

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపి, మాజీ మంత్రి

## యేసు మార్గంలో పయనిద్దాం : ఎమ్మెల్యే యెన్నం

- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 25 ప్రభాతవార్త: యేసు క్రీస్తు చూపిన మార్గంలోనే పయనిద్దామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని యంబిసి చర్చిలో క్రిస్మస్ పండగ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయనతో పాటు ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం కంటే గొప్పగా వచ్చే సంవత్సరం మీ జీవితాల్లో సుఖ సంతోషాలు నిండా ఉండాలని ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేద మహిళలకు ఉచిత బట్టలు పంపిణీ చేశారు. ఒబేదుల్లా కొత్వాల్, వరప్రసాద్, సుధీర్, చర్చి కౌన్సిల్ సభ్యులు జాకబ్, జెఐ డేవిడ్, టైటస్, సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్‌యాదవ్, సిజె బెనహర్, డ్యానియల్ సామ్యూల్, బండ సునీల్, ప్రశాంత్, సుజయ్ తదితరులు పాల్గొన్నారు.





సందేశమిస్తున్న ముఖ్య సందేశకుడు రెవ.కెజిఎస్ బాబురావు , ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

## బేతనీ ఎంబీ చర్చిలో ఘనంగా క్రిస్మస్

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 25 ప్రభాతవార్త : జడ్చర్ల పట్టణంలోని బేతని ఎంబి చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి క్రైస్తవులు పెద్దఎత్తున చర్చికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొత్త బట్టలు ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా అందరు చర్చిలో ఉత్సాహంగా గడిపారు. ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండలని ఈ సందర్భంగా యేసును ప్రార్థించారు. ముఖ్య సందేశకుడు రెవ. కెజిఎస్ బాబురావు యేసయ్యను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో రెవ. విలియం బూత్, ఫిలోమోన్, కెఎ తిమోతి, యూసి విద్యాసాగర్, ముండా మాజీ డైరెక్టర్ ప్రీతం పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

## కొనసాగుతున్న పడమటి అంజన్న ఉత్సవాలు

మక్తల్, డిసెంబరు 25 ప్రభాతవార్త : మక్తల్ పడమటి ఆంజనేయస్వామికి సోమవారం రెండో రోజు పలు ఉత్సవాలు జరిగాయి. ఆంజనేయస్వామికి ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు సోమవారం ఉదయం పవమాన హోమం నిర్వహించడంతో నేటి నుంచి ప్రోత్సాహం, రథోత్సవం, పాల ఉట్లు, చక్రస్నానం బ్రహ్మోత్సవాల్లో ఆటంకాలు లేకండా భక్తులకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా స్వామిని దర్శించుకోవాలని ఆలయ పూజారులు, వేద పండితులు ఈ యజ్ఞాన్ని నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం ప్రభోత్సవం, ఆలయ ఆవరణలో నెమలివాహన ఉత్సవాన్ని నిర్వహిస్తారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాల్గొంటారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో బంగారు పథకాలు

వనపర్తి టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త: దాచె లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో విజేత షాట్టాన్ కరాటే వారు నిర్వహించిన పోటీలో పెబ్బేరు మండలం రంగాపూర్ జడ్పీ హెస్ స్కూల్ విధయ్యర్థులు, దుక్ల, ఇద్ర, దిశికిత, అర్యనా, గాయత్రి, అక్షయా, మౌనిక, భార్గవి, రజియా కథాప్ విభాగంలో బాంగారు పథకంలు సాధిచిన వారికి అభినందనలు తెలిపారు. అంటాగే వీపనగండ్ల, మండల కేబివీబి స్కూలు విద్యార్థినీలు పూజు,నందిన ముపకేసినే,ప్రేమగా, చంద్రిక, ఆహ్, మల్లే, పల్లవి. నీరాజ, రహేనా హరికా వరలక్ష్మి కథసు మరియు స్పారింగ్ లో బంగారు పథకాలు సాధించిన హెడమాస్టర్ అంజనేయులు మరియు, ఎస్ఓ అరుణ, పిఇటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ ఉడ్ పట్టివేత



నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 25 ప్రభాతవార్త : ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మరికల్‌కు చెందిన తిరుపతయ్య అనే వ్యక్తి ట్రాక్టర్‌లో అక్రమంగా కలప తరలిస్తున్న సమయంలో ధన్వాడ మండలం రామక్రిష్ణయ్యపల్లి గ్రామ శివారులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని ఫారెస్టు బీట్ ఆఫీసర్ నవీన్‌కు అప్పగించడం జరిగిందని తెలిపారు. కలప బరువు ఆధారంగా జరిమానా విధించడం జరుగుతుందని ఫారెస్టు ఆఫీసర్ తెలిపారు.

## 27న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 25 ప్రభాతవార్త: జిల్లాలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఈనెల 27న స్థానిక ఏడిఈ కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు స్థానిక ఎస్ఈ వి. ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట సబ్ డివిజన్ కార్యాలయం ఆవ రణలో ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్న 1గంటల వరకు సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్ఈ ప్రభాకర్ ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి నారాయణపేట టౌన్, దామరగిద్ద, ధన్వాడ, మరికల్, నారాయణపేట రూరల్ విద్యుత్ వినియోగదారులు పాల్గొన వచ్చన్నారు. విద్యుత్ వినియోగదారులు కొత్త కనెక్షన్, బిల్డింగ్‌లో మార్పులు, పేరు మార్పిడి, లో ఓల్టేజీలో హెచ్చు, తగ్గులు మొదలగు సమస్యలు ఏవైనా రాత పూర్వకంగా రాసి ఇచ్చినట్లయితే వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఎస్ఈ పేర్కొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జన్మదిన వేడుకలు

ఖిల్లాఘనపూర్ డిసెంబర్ 25,ప్రభాత వార్త : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రధానిగా వాజ్పేయి దేశానికి ఎనలేని సేవలు అందించారని నిస్వార్థంగా సేవలు అందజేశారని బిజెపి జిల్లా నాయకులు మంగలి ఆశన్న అన్నారు. దేశంలో నదుల అనుసంధానం తో పాటు నిరుపేదలకు అంత్యోదయ కార్డు ద్వారా 35 కిలోల రేషన్ బియ్యం అందించడానికి కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుచ్చిబాబు గౌడ్ టిఆర్ఎస్ నాయకులు కే గోపి పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కల్వకుర్తి, డిసెంబర్ 25, ప్రభాతవార్త: క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే నిజమైన క్రీడాకారులుగా రాణించగలుగుతారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు స్నేహబంధాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. సోమవారం అక్షరవనంలో వీఎఫ్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వందేమాతరం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్య, వైద్యం, క్రీడలకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. గ్రామీణ క్రీడలను పెంపొందించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులకు, గ్రామ యువకులకు పొత్సాహం కల్పించి క్రీడలను మరుగున పడకుండా అబివృద్ధి చేయాల్సిన బాధ్యత ఎంతైన ఉందన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలన్నారు. వందేమాతరం ఫౌండేషన్‌కు తాను ఎప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, డీఎస్పీ పార్థసారథిగౌడ్, నాయకులు విజయ్ కుమార్‌రెడ్డి, సంజీవ్‌యాదవ్, బాలునాయక్, శ్రీకాంత్‌రెడ్డి, రాహుల్, చంద్రకాంత్‌రెడ్డ, రమాకాంత్‌రెడ్డి,జక్కుల చిన్న జంగయ్యయాదవ్, అలీ, రామస్వామి, ఎస్ఐ రమేష్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ అద్యక్షులు శశాంక్‌రెడ్డి, వీరెడ్డి మాధవరెడ్డి, కల్వకుర్తి ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ జితేందర్, వెల్దండ ఎస్‌బీఐ మేనేజర్ శ్రీధర్, క్రీడాకారు తదితరులు ఉన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

### నారాయణపేట ఎమ్మెల్యే డా. పర్ణిక రెడ్డి

నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 25 ప్రభాతవార్త : యువత రాజకీయాల్లోకి రావాలని,యువతతోనే అభివృద్ధి తొందరగా ముందుకు సాగుతుందని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. యువత తలచుకుంటే సాధ్యం కానిది ఏమి లేదని ఆమె తెలిపారు.నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన శివన్న సైన్యం సభ్యుడైన జరంగ్ రాము జన్మదిన వేడుకలు స్థానిక సివిఆర్ భవన్‌లో సోమవాం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్త అయిన జరంగ్ రాము జన్మదినం ఉందని తెలుసుకున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి స్వయంగా తాను రామును సివిఆర్ భవనానికి పిలిపించి దగ్గరుండి కేక్‌ను కట్‌చేయించి యువ కార్యకర్తలలో కొత్త జోష్ నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపించడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తన విజయంలో యువత పాత్ర కూడా ఎంతో కీలకంగా నిలిచిందన్నారు. యువతతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తానని ఆమె తెలిపారు. అయితే తన జన్మదినాన్ని జరిపించిన ఎమ్మెల్యే పర్ణికరెడ్డికి జరంగ్ రాము చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, కౌన్సిలర్ సలీం, పార్టీ సీనియర్ నాయకుడు వకీల్ సంతోష్‌కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవిందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వెంకుగౌడ్, మాజిద్ పాష, మైనార్టీ నాయకులు మైనొద్దిన్, శివన్న సైన్యం సభ్యులు బండి ఆనంద్, కుర్వ మనోజ్, అభిలాష్, హర్ష, జిన్గేరి, మనోజ్, కళ్యాణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి చిత్రపటం అందజేస్తున్న రాము



## సౌత్ ఇండియన్ పోటీలకు పీయూ జట్లు

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 25 ప్రభాతవార్త: సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆల్ ఇండియా పోటీలకు పీయూ జట్లు పయనమయ్యాయి. పాలమూరు విశ్వవిద్యాలయానికి చెందిన మహిళలు, పురుషుల ఖోఖో జట్లు, మహిళల చెస్ జట్టు సోమవారం కేరళ, తమిళనాడుకు బయలేదేరాయి. నేటినుంచి ఈ నెల 30 తారీఖు వరకు కేరళలోని యూనివర్సిటీ ఆఫ్ కాలికట్, తమిళనాడులోని సెంట్రల్ యూనివర్సిటీ, అంబేద్కర్ లా యూనివర్సిటీలో సౌత్‌జోన్ పోటీలు జరగనున్నాయి. ఈమేరకు పోటీలో పాల్గొనే క్రీడాకారులకు వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య ట్రాక్‌సూట్, టీం యూనిఫామ్ అందజేశారు. విజయం సాధించి తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడి వై. శ్రీనివాసులు, కోతులు తిరుమలేష్, రూప, శరనేష్, బసంత్‌రెడ్డి పాల్గొన్నారు.



# వాజ్‌పేయి జీవితం ఆదర్శనీయం

### బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్

### కేంద్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే: డికె అరుణ

### ఘనంగా సుపరిపాలన దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న శాంతికుమార్

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 25 ప్రభాతవార్త : భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జీవితం ఆదర్శనీయమని ఆయన పరిపాలన కాలాన్ని సుపరిపాలన దినోత్సవంగా బిజెపి ప్రభుత్వం నిర్వహిస్తుందని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అనంతరం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మాట్లాడుతూ ఇటీవల దేశంలో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయ దుందుబి మోగించిందని కేంద్రంలో మళ్లీ వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడని,మోడీ చేతిలోనే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ప్రతి భారతీయుడు గర్వపడేలా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న గొప్ప నేత అని కొనియాడారు. తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో కేవలం ప్రభుత్వం మీద వ్యతిరేకతతోనే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని, కానీ బిజెపి ప్రభుత్వం గట్టి ప్రతిపక్ష పాత్ర పోషించిందని చెప్పారు.

## మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

### కిటకిటలాడిన అయ్యప్ప కొండ

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 25 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అయ్యప్పస్వామి నామస్మరణ మార్మోగింది. అయ్యప్ప మాలాధారణ స్వాములు వేలాదిగా శోభాయాత్ర నిర్వహించారు. అయ్యప్ప కొండపై వెలసిన అయ్యప్పస్వామి వారి ఆభరణాల ఊరేగింపు, పల్లకిసేవ అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. దారి పొడవునా చిన్నారుల చిరుతల భజన అందరిని ఆకట్టుకుంది. అయ్యప్పస్వామిని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# గ్రామాల్లో క్రైస్తవుల సంబరాలు



చిన్నచింతకుంటలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్ ఎపి అగస్టిన్



పాలెంలో దుస్తుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి

చిన్నచింతకుంట, డిసెంబరు 25 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఎంబి సీయోను చర్చిలో స్థానిక పాస్టర్ రెవ. ఎఎస్ గిద్దియోన్ అధ్యక్షతన క్రిస్మస్ పండగను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు ముఖ్య ప్రసంగికులుగా పాస్టర్ ఎపి అగస్టిన్ హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ క్రీస్తు బోధనలు మానవాళికి ఎంతో ఆచరణీయమని తెలిపారు. కార్యక్ర మంలో ఎంబి సీయోను, చర్చి చైర్మన్ రెవ.జి. మోషే, వైస్ చైర్మన్ ప్రకాశం, సెక్రెటరీ జి యోన, ట్రెజరర్ సుదర్శన్, ఎస్. ఆనంద్, ఫిలోగు, శేఖర్, యాకోబు, ప్రతాప్, మలగర్, ఎల్ఎం రాజు, విజయ్, చర్చి కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

### అయిజలో పండ్లు పంపిణీ

అయిజ, డిసెంబర్ 25, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని వివిధ హస్పిటల్లో యాచకులకు, అనాథలకు, క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక జెడ్పిహెచ్ఎస్ 10వ తరగతి 2009 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రోగులకు, రోగుల సహాయకులకు, మరియు అయిజ పరిసరాల్లో ఉన్న యాచకులకు, అనాథలకు పండ్లు, బెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత ఆరేండ్లుగా క్రిస్మస్‌కు పేదలకు సహాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు చంటి, నక్క చంద్రశేఖర్, ప్రేమరాజు, యాపదిన్నె, భాష, దేవదానం, రాజు, ఉదయ్ కుమార్, నక్క ప్రవీణ్, మహేశ్, ప్రసాద్, ప్రశాంత్, జాషువా తదితరులు పాల్గొన్నారు.

### పాలెంలో దుస్తుల పంపిణీ

కొత్తకోట, డిసెంబర్ 25, ప్రభాతవార్త: కొత్తకోట మండలం పాలెం గ్రామంలోని బేతని చర్చిలో తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవులకు ఉచితంగా పంపిణీ చేసిన క్రిస్మస్ దుస్తులను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సతీమణి క్రైస్తవులకు పంపిణీ చేశారు. ముందుగా క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం బేతని చర్చి పాస్టర్ విలియమ్స్ దైవ సందేశం అందించారు. కనిమెట్ట గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఇటీవల రోడ్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రావుల జితేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ రాధాకృష్ణ రెడ్డి, పాలెం మాజీ సర్పంచి బాలరాజు, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కన్నుల పండువగా దత్తాత్రేయ స్వామి రథోత్సవం



మక్తల్ రూరల్, డిసెంబరు 25 ప్రభాతవార్త : మక్తల్ మండలం గ్రామ సమీపంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయం వద్ద సోమవారం రథోత్సవ వేడకలను కన్నుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు ఆలయం వద్ద ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తి విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామివారికి డోలారోహణం హోమం తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయం వద్ద మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ వనజ, బిజెపి రాష్ట్ర నాయకులు జలంధర్‌రెడ్డి, కొండయ్య, మాజీ జడ్పీటిసి బలరాంరెడ్డి, గ్రామసర్పంచ్ మహదేవమ్మ, ఎంపిటిసి సుమిత్ర, ఉపసర్పంచ్ కృష్ణగౌడ్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



మాట్లాడుతున్న పుట్ట ఆంజనేయులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త: తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ సమావేశము శారద అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ గత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని, అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఉద్యోగి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కార్యాలయాల దగ్గర ప్రాజెక్టు మీటింగులు సెక్టార్ మీటింగ్లో వలె మండలాల వారిగా జరపడం సరైనది కాదని, గతంలో వలె ప్రాజెక్టు మొత్తం ఒకే రోజు సమావేశాలు ఏర్పాటు చేయాలని ఈ ప్రాజెక్టు మీటింగ్లకు సరిపడా వసతులు కల్పించాలని 50,60 ఏళ్ళ వయసు ఉన్నవాళ్లు అంగన్వాడీ టీచర్లు ఉన్నారని మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని అలాంటి వారికి కూడి కింద కూర్చోవడం రోజంతా సమావేశం జరుపుకోవడం చాలా ఇబ్బంది పడుతున్నారని,కాబట్టి అవసరం అంటే నెలకోసారి ఫంక్షన్ హాల్ అయిన మాట్లాడి లేదంటే పెద్ద ఆఫీసు తీసుకోనై న ఏర్పాటు చేసి సమావేశము జరపాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని, రెండో పిఆర్సి, ఐఆర్, అంగన్వాడి ఉద్యోగులకు వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీచేయాలని రెండో పిఆర్సి ఫైనల్ చేసేటప్పుడు పేస్కేలు కనీస వేతనం నిర్ణయించాలి అని డిమాండ్ చేశారు. రిటర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష,ఆసరా పెన్షన్ 60 సంవత్సరాలు దాటిన వారికి బిఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెట్టించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత, వనపర్తి ప్రాజెక్టు నాయకులు శారద, వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు విజయ,శాంతాబాయి లలిత మహేశ్వరమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కమ్మేసిన పొగ మంచు...



**వెల్దండ,డిసెంబర్25 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలో తెల్లవారుజామున 9 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్మేసింది. వెల్దండ మండలం గుండ హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారి సాగడంతో పొగ మంచు దట్టంగా ఉండటంతో వాహనదారులు వాహనాల లైట్స్ వేసుకొని ప్రయాణాన్ని కొనసాగించారు. 9 గంటల వరకు గ్రామస్తులు సైతం బయటక రాకుండా ఇళ్లలోనే ఉన్నారు. పొలాలకు వెళ్లే రైతులు పొగమంచు, చలి కారణంగా తమ పనులను ఆలస్యంగా మొదలు పెట్టారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి



**కృష్ణ,డిసెంబరు 25 ప్రభాతవార్త :** క్రిష్ణ మండల కేంద్రం దత్తాత్రేయ మందిరంలో మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయి దేహం కోసం కాకుండా దేశం కోసమే అర్పితమని చాటిచెప్పి దేశంకోసం, ధర్మంకోసం అహర్నిశలు పాటుపడి రాజకీయాల్లోకి మచ్చలేని నాయకుడిగా శత్రువులను కూడా మిత్రులుగా మలుచుకుని అజాత శత్రువుగా పేరు సంపాదించి మూడు సార్లు దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలను తెచ్చి ప్రపంచంలోనే భారతదేశ ఔనత్యాన్ని కాపాడిన గొప్ప నాయకుడు వాజ్‌పేయి అని ప్రతి కార్యకర్త, నాయకుడు వారిని స్ఫూర్తిగా తీసుకుని వారి అడుగు జాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోంశంకర్‌గౌడ్, జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. శ్రీనివాసులు, నల్లె నర్సప్ప, మాజీ అధ్యక్షులు జెగ్గిలి ఉసేనప్ప, అజిత్, దీక్షితులు, కుర్వ బాలరాజు, శక్తిసింగ్, రాజు, మెడికల్ రవ, దవలే రమేష్, క్రిష్ణ, అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న ధనుర్మాస పూజలు



**బిజినేపల్లి,డిసెంబరు 25 ప్రభాతవార్త :** పాలెం శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి దేవా లయంలో ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో నిత్యం ధనుర్మాస పూజలు నిర్వహిస్తున్నారు. ప్రధానార్చకులు మాట్లాడుతూ శ్రీస్వామివారికి ధనుర్మాసం సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతసేవ, స్వామివారి బావినుండి బిందెసేవ, నిత్య ఆరాధన, తిరుప్పావై ప్రవచనం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది శివకుమార్, బాబయ్య, భక్తులు, స్వాములు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు..

**బిజినేపల్లి,డిసెంబరు 25 ప్రభాతవార్త :** క్రిస్మస్ సందర్భంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చిలను విద్యుద్దీపాలంకరణతో, క్రిస్టమస్ ట్రీలతో ప్రత్యేకంగా అలంకరించారు. చిన్న పెద్ద శాంత క్లాస్ వేషధారణతో సందడి చేస్తూ కనిపించారు. పలు ప్రార్థన మందిరాల్లో క్రీస్తు జననాన్ని వివరించే లా బొమ్మలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ప్రత్యే క ఆకర్షణగా నిలిచాయి. క్రైస్తవులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఏసుక్రీస్తును కీర్తిస్తూ పలు గీతాలాపలనతో అలరించారు. నృ త్యాలు చేస్తూ చిన్నారులు ఆకట్టుకున్నారు. పాస్టర్ జాషువా క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండగ జరుపుకుని ఎంతో పవిత్రంగా భావిస్తారని చెప్పా రు. జీసస్ జన్మించి నేటికి రెండువేల ఏళ్లు దాటినా కరుణామయుడుగానూ, దయామయుడుగానూ క్రైస్తవులతో ఆరాధనలను అందుకుంటు న్నాడని వివ రించారు. కార్యక్రమంలో బెబెస్తా గాస్పెల్ ఎంబి చర్చిలో చర్చ్ ఫౌండర్ సిపి సైమన్, సంఘ పెద్ద సిఆర్ సుధాకర్, సంఘ సభ్యులు దినకర్, జయరాజ్, బాలరాజు, జేపూ, భాను, నవీన్, వివిధ గ్రామాల వారు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**వెల్దండ, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రాచూర్, గుండాల, కుప్పగండ్ల, అజిలాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. క్రైస్తవ సోదరులు ప్రార్థన మందిరాలతో పాటు నివాస గృహాలను విద్యుత్ వెలుగులతో పాటు స్టార్ గుర్తును ఇంటిపై ఉంచారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఉదయం చర్చిలకు చేరుకొని ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. అందరికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వెల్దండ మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకల్లో సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ కిట్స్ పంపిణీ చేసి క్రైస్తవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసూక్రీస్తూ జన్మించిన సందర్భంగా శాస్త్రీయమైన అనవాళ్లతో లోకరక్షకుడు జన్మించాడని సూచనలు ప్రకృతి పరంగా వెలువడినట్లు తెలిపారు. ఆకాశంలో తొక చుక్క వెలియడం చూచిన తూర్పు దేశ జ్ఞానులు ఆ నక్షత్రాన్ని అనుసరిస్తూ ఏసుక్రీస్తూ జనన స్థలాన్ని గుర్తించడం, అదే రీతిలో పంట పొలాల్లో గొర్రెల కాపరులకు దేవదూత ప్రత్యక్షమయ్యారని తెలుపుతూ దైవ సందేశం చేశారు. కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు తదితరులు ఉన్నారు.

## చర్చిలో చిన్నారులకు స్వీట్లు పంచిపట్టిన లిక్కి నవీన్‌గౌడ్..!!



**భూత్పూర్,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** క్రిస్మస్ దినోత్సవం సందర్భంగా సోమవారం భూత్పూర్ పట్టణంలోని బీసీ కాలనీలో ఉన్న చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చిలో చిన్నారులకు భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్, లిక్కి విజయ్‌కు మార్‌గౌడ్, జమీర్, ధనుంజయ్, అఫ్రోస్, అస్లం, శ్రీకాంత్, పులగుర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ, వనితాక్లబ్ 2024 కల్వకుర్తి నూతన కార్యవర్గం ఎన్నిక



**కల్వకుర్తి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** వాసవీక్లబ్ కేసీజీఎఫ్, వనితాక్లబ్ కల్వకుర్తి 2024నకు వాసవీ క్లబ్ సీనియర్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు, డైరెక్టర్ కల్వ హరికృష్ణ, ఇంటర్నేషనల్ ప్రొగ్రాం కోఆర్డినేటర్ కలిమిచెర్ల రమేష్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రీజియన్ చైర్మన్‌గా జూలూరి సత్యనారాయణ, అధ్యక్షులుగా చిదిరే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కల్వ ఆంజనేయులు, కోశాధికారిగా దుగ్గి అశోక్‌కుమార్, కల్వకుర్తి వనితాక్లబ్ అధ్యక్షులుగా చిదిరే శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కల్వలక్ష్మి, కోశాధికారిగా దుగ్గి ధనలక్ష్మిలను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీని జూలూరి రమేష్‌బాబు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## భరతమాత ముద్దుబిడ్డ అటల్‌జీ



**చిన్నచింతకుంట,డిసెంబరు 25 ప్రభాతవార్త :** భరతమాత ముద్దుబిడ్డ అజాత శత్రువు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయం వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి పూలమాలలు వేసి బిజెపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటల్ జీ ఎంతో రాజనీతుజ్ఞుడని అలాంటి నేతను బిజెపి కార్యకర్తలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, అసెంబ్లీ కన్వీనర్ రమేష్, జిల్లా నాయకులు ఎర్ర వెంకటన్న, చంద్రుడు, మండ అధ్యక్షుడు దశరథ్, మండల నాయకులు బాలచందర్, మనోహర్, సత్యంగౌడ్, రమేష్, రాజు, గోపాల్, నాగన్న, వెంకటన్న, నర్సింలు, నరసింహ, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ భీమా చెక్కు అందచేత...



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** ఘనపూర్ మండలానికి చెందిన బి.ఆర్.యస్ నాయకులు ఆకుల.లక్ష్మయ్య ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించాడు. సోమవారం పార్టీ భీమా ద్వారా 2 లక్షల రూపాయల చెక్ ఆయన భార్య ప్రమీలకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి కృష్ణా నాయక్, సర్పంచ్ వెంకట రమణ, మండల అధ్యక్షులు రాళ్ల.కృష్ణా పాల్గొన్నారు.

# చట్టపరంగా నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలి..

**ఎస్సీ ఎస్టీ,ఉమెన్ అగైనెస్ట్ కేసులు**
**పోక్సో కేసుల పరిష్కారం కన్వెన్షన్ పై దృష్టి సారించాలి.**
**పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశంలో**
**జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి**



సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** నమోదు అయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్టు తయారు చేసి కోర్టులో చార్జి వేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, ఐపిఎస్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పోలీ స్టేషన్లలో పెండింగులో ఉన్న కేసులను వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకుని పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ...సమగ్ర విచారణ ద్వార నిందితులకు శిక్ష పడేవిధంగా చేసి బాధితులకు న్యాయం చేకూరేలా అధికారులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్థనలు ఫిర్యాదులు సమాచారం సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించాలని వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ త్వరతగతిన న్యాయస్థానం ద్వార తీర్పు వెలువడేలా చేసి శిక్షల రేటును పెంచాలని కోరారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను తర్వగా డిస్పోజల్ చేయాలని అన్నారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. నేరాలు జరిగే ప్రదేశాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రదేశాలు హాట్ స్పాట్ గా గుర్తించి పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ బుక్‌ను తనిఖి చేసేటట్లు చూసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పట్టణాలలో, గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో పని చేయని వాటిని గుర్తించి అందుబాటులో తీసుకురావాలని సూచించారు. జిల్లా లో సీసీ కెమెరాలను మరింత పెంచేందుకు వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించి, సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునేల చూడాలని తెలిపారు. ప్రతి కేసులో నిందితులకు సంభందించి పాపిలాన్ డివైస్ ను ఉపయోగించి ప్రింగర్ ప్రింట్ తీసుకోవాలని తద్వారా భవిష్యత్ లో వారు ఏ నేరం లో పాల్గొన్న గుర్తించేందుకు సులభతరం అవుతుందని అన్నారు. సైబర్ క్రైమ్ కేసు నమోదు చేయాలన్నారు. గ్రామాలు, పాఠశాలలు ,కళాశాలలో సైబర్, కమ్యూనిటీ పోలీస్ అవేర్నెస్ ప్రోగ్రాంలు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణను కలిగి ఉండాలని, బాధ్యత తో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అదే విధంగా జిల్లాలోని గంజాయి డ్రగ్స్ వాటిపై నిగా పెంచాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామదాసు తేజావత్, వనపర్తి సర్కిల్, ఇన్స్పెక్టర్ మహేష్, కొత్తకోట ఇన్స్పెక్టర్ రవిపాల్, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా ఎస్‌బి ఎస్ఐ శ్రీ జలంధర్ రెడ్డి, జిల్లాలో ని స్టేషన్‌ల ఎస్సైలు, ఐటీ మరియు డీసీఆర్‌బీ సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప స్వామి) వారికి

## పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



**మల్దకల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త:** గద్వాల్ నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలోని శ్రీశ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప స్వామి) బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి కి ఈవో, వేద బ్రాహ్మణులు పూర్ణ కుంభంతో ఎమ్మెల్యే దంపతులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి కళ్యాణం మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు స్వామి వారి ఆశీస్సులు పొందడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిండం జరుగుతుంది. కళ్యాణ వేడుకల్లో అశేషమైన జనం మధ్యలో లోక కళ్యాణం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నులపండుగగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే దర్శనానికి, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎలాంటి పంచనీయ సంఘటన జరగకుండా జాతర వేడుకలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు రాజారెడ్డి విజయ్, జెడ్పిటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి దంపతులు, మండల పార్టీ అధ్యక్షులు వెంకటన్న, ఆలయం చైర్మన్ ప్రహల్లాదరావు, జిల్లా, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచు యాకోబు, కౌన్సిలర్ నాగిరెడ్డి, సత్యంరెడ్డి, విక్రమ్, సింహారెడ్డి, చక్రంరెడ్డి, శేషంపల్లి నర్సింహులు, అజయ్, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మరాజు, బద్రి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని అనుసరించాలి...



అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి,డిసెంబర్25,ప్రభాతవార్త:** మానవాళి యొక్క సుఖ శాంతి సౌభాగ్యము, ఆయురారోగ్య, ఐశ్వర్యములను కాంక్షించి లోకోద్ధరణతత్పరులగు మహనీయుల యజ్ఞయాగాది క్రతువులు, జప, తపములు, ప్రవచనములు, భజనల ద్వారా మనలో ఆధ్యాత్మికతను పెంపొందిం చుటకే స్వామి వారి కళ్యాణోత్సవాలను, యజ్ఞ హోమ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారంకల్వకుర్తి పట్టణంలో అయ్యప్ప ఆలయ ఆవరణలో అయ్యప్ప స్వాములు నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రీక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతాయని ఆయన పేర్కొ న్నారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ గోళి సుదర్శన్‌రెడ్డి, వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి, కౌన్సిలర్ షేక్ ఏజాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షాన్‌వాజ్‌ఖాన్, నాయకలు హన్మనాయక్, గోరటి శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, జంగయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఇంటర్ స్టేట్ కరాటే పోటీలలో కొత్తకోట గాడ్స్ ఆన్ వారియర్స్



**కొత్తకోట,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** ఈ నెల 24న వనపర్తి జిల్లా కేంద్రంలోని దిక్షా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 800 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో కొత్తకోట పట్టణానికి చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు వెండి పథకాలు సాధించారు. వీరిలో వెపన్ విభాగంలో హఫీజ్, లాస్య బంగారు పథకాలు, కూమీతి విభాగంలో భానుచారి, యోగేశ్వరి, లక్ష్మీకాంత్ రెడ్డి, బంగారు పథకాలు అబ్దుల్ రెహమాన్ నందకిషోర్, అన్విత, ఏకాంబరి, గౌతమ్, సాయి చరణ్, విక్రమ్, సురేందర్, పవన్, శేఖర్, సిల్వర్ మెడల్ సాధించారు. మీరే కాక కొత్తకోట విద్యార్థులు గ్రాండ్ ఛాంపియన్ ఫైనల్ లో అండర్ నైన్ ఇయర్స్ కుమ్మితే విభాగంలో అండర్ 12 ఇయర్స్ కుమిచే విభాగంలో రన్నర్ గ్రాండ్ ఛాంపియన్షిప్లుగా నిలిచారు. సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగిందని అని క్లబ్ డిప్యూటీ ఫౌండర్స్ జి హరీష్ యాదవ్ జాఫర్ సాదిక్ తెలిపారు. ఈ విద్యార్థులను క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ విద్యార్థులను అభినందించారు. క్లబ్ మాస్టర్స్ , మంజునాథ్, శివరాజ్, ఇంతియాజ్, సుమా, కురుమూర్తి యాదవ్ విద్యార్థులను అభినందించారు.

## సత్యనారాయణ మృతిపై తీవ్ర సంతాపం:పాలమూరు యూనివర్సిటీ వద్ద నివాళి



యూనివర్సిటీ వద్ద సత్యనారాణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీయూ బృందం

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 25 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ పదిహేను రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి 11 గం.లకు మృతి చెందారు. విషయం తెలుసుకున్న విసి లక్ష్మీకాంత్ రాథోడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను ఓదార్చి, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఇంత చిన్న వయస్సులో అకాల మరణం చెందడం బాధారకమని రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం యూనివర్సిటీ ప్రధాన ముఖద్వారం దగ్గర ఆయన చిత్రపటానికి వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణయ్య, డా. రాజశేఖర్, కరుణాకర్‌రెడ్డి, నాన్ టీచింగ్ ప్రతినిధులు రామ్మోహన్, నారాయణరెడ్డి, శ్రీశైలం, రామకృష్ణ, శ్రీనివాస్, సూర్య తదితరులు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇదిలా ఉండగా సత్యనారాయణ యాదవ్ గతంలో ఫార్మసీ కాలేజీలో ల్యాబ్ అసిస్టెంట్‌గా, ప్రస్తుతం యూనివర్సిటీ పీజీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో నారాయణపల్లికి చెందిన సత్యనారాయణకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.

## ఎంబి చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- సందేశాన్ని అందించిన ఫాస్టర్ వీ.ఎస్.భాస్కర్**



సందేశాన్ని అందిస్తున్న ఫాస్టర్ వీ.ఎస్.భాస్కర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా స్ట్రిస్ వే డుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఫాస్టర్ వీఎస్.భాస్కర్ ముఖ్య సందేశకులుగా మాట్లాడుతూ క్రీస్తు పుట్టకను గురించి సందేశాన్ని అందించారు. పాపులను రక్షించుటకై ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చారని, ఈ లోకంలో ప్రతి ఒక్కరు ఇతరులపై ప్రేమతో మెలుగాలని, శాంతి నీకు నెలకొల్పడానికి మాత్రమే ప్రభువైన ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చారని తెలిపారు. అనంతరం సంఘ పెద్దలు, పిల్లలు, మహిళలు అందరు కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంబీ చర్చి చైర్మన్ కేఎస్.జోసెఫ్, వైస్ చైర్మన బీఎన్.సంపత్‌కుమార్, సెక్రటరి పీ.సంపత్‌కుమార్, సంఘ పెద్దలు బీఎన్.ఎలియా, విజయ్‌కుమార్, దయానంద్, హనీ, సామెల్, ప్రదీప్‌కుమార్; జయసింహ, మహిళలు తదితరులు ఉన్నారు.

## భూత్పూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..!!

**- చర్చిలో ప్రార్థనలు,వేడుకలకు హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మురళిధర్‌గౌడ్..**

**భూత్పూర్,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** క్రిష్టియన్లు ఎంతో పవిత్రంగా కొలిచే జీసస్ క్రీస్తు ప్రత్యేక పర్వదినం క్రిస్మస్ దినోత్సవ వేడుకలు భూత్పూర్ బీసీ కాలనీలోని చర్చిలో ఎంతో ఘనంగా జరిగాయి. చర్చిలో జరిగిన జీసస్ ప్రార్థనలు, కిస్మస్ వేడుకలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మురళిధర్‌గౌడ్, పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు గడ్డం ప్రేమ్‌కుమార్‌లు హాజరై ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు, క్రిస్మస్ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



క్రిస్మస్ పండుగ సందర్భంగా భూత్పూర్ బీసీకాలనీ చర్చిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మురళిధర్‌గౌడ్

## నిరుపేద మహిళలకు చీరల పంపిణీ..



**చిన్నచింతకుంట,డిసెంబరు 25 ప్రభాతవార్త :** క్రిస్మస్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అప్పంపల్లి విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ క్రిస్మస్ పండగను క్రైస్తవ సోదరులు సంతోషంగా జరుపుకోవాలన్నారు. కష్టాల్లో ఉండే వారికి ప్రేమ, కరుణను చూపాలని ఏసుక్రీస్తు బోధించారని ఆయన తెలిపారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరల పంపిణీచేశారు. కార్యక్రమంలో పోర్ల వెంకటేష్, ఎం.కె. విజయ్, ఏసేపు, ఖాన్‌సాబ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానించిన సర్పంచ్ రేవతి



**వెల్దండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఇటీవల శాసనసభ ఎన్నికల్లో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డిని చెర్కూర్ గ్రామ సర్పంచ్ రేవతి రాజశేఖర్ హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేవతి రాజశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంలో చెర్కూర్ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చుకుంటామన్నారు. సన్మానించిన వారిలో గ్రామస్తులు భీమరాజు, చంద్రయ్య, రమేష్, బాలయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన నాయకులు



**దేవరకద్ర,డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే మదుసూదనం డ్డిని సోమవారం కౌకుంట్లకు చెందిన ఉపసర్పంచ్ నీలిన రసింహ్మలు, నజీర్ ,అచల్, నసీర్, యాకుబ్ మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు సన్మానించి పూల బొకె అందజేశారు.

## ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు..



**దేవరకద్ర,డిసెంబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్ర, కౌకుంట్ల మండలాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని చర్చీలలో పలు ఆధ్యాత్మిక కార్యాక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన క్రైస్తవసోదరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల చర్చీలలో క్రైస్తవసోదరులకు ఆయా పార్టీలకు చెందిన నాయకులు వెళ్ళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలందరికీ క్రిస్టమస్ పండగ శుభాకంక్షలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** ప్రేమే మార్గం సేవే లక్ష్యంగా అధికారపక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందరికీ ఉంటూ సుభిక్షా పరిపాలన సౌలభ్యం చేసిన బడుగు బలహీన వర్గాల ఆత్మ బంధువుగా ప్రజలందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజానాయకుడు మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మరియు జిల్లా ప్రజలందరికీ క్రిస్టమస్ పండగ శుభాకంక్షలు తెలిపారు.

## దేవరకద్రలో ప్రారంభమైన ఆంజనేయస్వామి ఉత్సవాలు..


**- ఘనంగా మన్యుసూక్త పునశ్చరణ హోమం.. - 26న తెల్లవారుజామున రథోత్సవం**



**దేవరకద్ర,డిసెంబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది స్వామివారి ఉత్సవాలను పట్టణప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామివారి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలలోని మొదటిరోజు స్వామి వారి సన్నిధిలో మన్యుసూక్త పునశ్చరణ హోమాన్ని దేవస్థానంలో సాంప్రదాయరీతిలో పురోహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని రకరకాలపూలు,వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసి అలంకరించారు. అలాగే స్వామి పూజారులు శ్రీనివాసచారి, ప్రాణేశ్‌చారి, సంజీవచారిల అధ్వర్యంలో వారికి అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అఖండభజన ప్రారంభం..** శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా సోమవారంవ దేవస్థానం ముందు పచ్చనిపందిరి వేసి అఖంభ భజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించనున్నారు. అలాగే ఉత్సవాలలోని ప్రధాన ఘట్టమైన రథోత్సవాన్ని ఈ నెల 26న తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారికి వివిధ పూజలు నిర్వహించనున్నారు.

## కూచిపుడి నృత్య ప్రదర్శనలో నల్లమల్ల విద్యార్థిని..



**అచ్చంపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**తెలుగువారి ప్రాచీన నృత్యం కూచిపుడి డ్యాన్స్ లెసెన్ గిన్నిస్ వరల్డ్ రికార్డులోకెక్కింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో 3783 మంది కళాకారులు కూచిపుడి నృత్యం చేసి కళా వైభవాన్ని ప్రపంచానికి చాటారు. నృత్య ప్రదర్శనలో నల్లమల్ల ప్రాంతం అచ్చంపేటకు చెందిన కపిళవాయి రాంమోహన్ ప్రవళికల కుమార్తె కపిళవాయి శ్రేష్ట మోహన్‌కు అవకాశం దక్కింది. ఆదివారం రాత్రి గచ్చిబౌలి అథ్లెంటిక్స్ స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపుడి కళా వైభవం పేరిట లార్జెస్ట్ లెసన్ నృత్యాన్ని ప్రదర్శించారు. స్టేడియం నలుమూలల 7 నిముషాల పాటు కళాకారులు నృత్యం చేస్తూ ప్రదర్శించారు. నల్లమల్ల విద్యార్థిని పాల్గొని ఈ ప్రాంత ప్రతిష్టను చాటింది. విద్యార్థిని గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో భాగస్వాములైనందుకు పీసీసీ ఉపాధ్యక్షులు కపిళవాయి చంద్రమోహన్, ముత్యాలు చారి, విశ్వేశ్వరచారి, రాఘవాచారి, శ్రీనివాసాచారి, బ్రహ్మాచారి, జంగాచారి, వెంకటాచారి, తరుణ్, సాయితో పాటు పలువురు అభినందించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు..



**అచ్చంపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**క్రిస్మస్ పర్వదినం సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని పలు చర్చిల్లో జరుగుతున్న వేడుకల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని దుస్తులు పంపిణీ చేశారు. క్రైస్తవ సోదరులకు ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ నాయకులు శుభా కాంక్షలు తెలిపారు. మానవళి అంతా సుఖ సంతోశాలతో ఉండాలని, ధర్మాన్ని ఆచ రించే వారికి ధైర్యం మెండుగా ఉంటుందనడానికి ఏసుక్రీస్తు జీవితమే ఆదర్శమని పేర్కొన్నారు. ధర్మం కోసమే పెద్దలను ప్రశ్నించి సిలువ ఎక్కారని, భయపడకుండా తన సువార్తను ఎంతో సాహ సం, సహనంతో ప్రవర్తించారని, క్షామ, కరుణ,ప్రేమ, త్యాగమనేవి మానవ జీవితానికి అవసర మన్నారు. వాటిని పాటించాలని సూచించిన ఏసుక్రీస్తు బోధనలను అందరు ఆదరించాలన్నారు. ఆయన వెంట అమ్రాబాద్‌జెడ్పీటీసీ అనురాధ, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, గౌరి శంకర్, గోపా ల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## జీవో నెం.46ను రద్దు చేస్తాం...

**-పోలీస్ అభ్యర్థులు ఆందోళన చెందవద్దు... -ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**అచ్చంపేట,డిసెంబర్25 ప్రభాతవార్త:**జీవో నెం.46ను కాంగ్రెస్ ప్రభుత్వ దృష్టిలో ఉందని, జీవోను త్వరలో రద్దు చేసే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ అభ్యర్థి మన్నన్ అడిగి ప్రశ్నకు ఎమ్మెల్యే సమాధానమిస్తూ మాట్లాడారు. గత ప్రభుత్వం వేసిన పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఎన్నో ఇబ్బందులు తలెత్తాయని, జీవో నెం.46 ద్వారా గ్రామీణ ప్రాంత పోలీస్ అభ్యర్థులు ఇబ్బందులకు గురవు తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జీవో నెం.46 ద్వారా మహబూబ్‌నగర్, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, ఈ విషయంపై సీఎం సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. దీనిపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని, ఈ విషయం కోర్టులో ఉన్నప్పటికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ఎవ్వరు ఆందోళనకు గురి కావద్దని 100శా తం 46 జీవోను రద్దు చేస్తామన్నారు.

## అయోధ్య రాముని అక్షితలతో సర్పంచి ఊరేగింపు..!!



**భూత్పూర్,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం అయోధ్యలోని రాముని అక్షితలను భూత్పూర్ మండలం తాటిపర్తి సర్పంచి ఆకుల వెంకటయ్య నేతృత్వంలో సోమవారం అమిస్తాపూర్‌లోని శ్రీఅంజనేయస్వామి అలయం నుంచి తీసుకువెళ్లి తాటిపర్తి గ్రామంలో సర్పంచి ఆకుల వెంకటయ్య నేతృత్వంలో గ్రామస్తులు పవిత్రమైన అక్షితలను తలపై మోసుకుని భారీ ఊరేగింపు నిర్వహించారు. ఇదేవిధంగా భూత్పూర్‌కు చెందిన శ్రీఅంజనేయస్వామి భజన కమిటీ సభ్యులు కృష్ణయ్యగౌడ్,అంజయ్యగౌడ్,వడ్ల బ్రహ్మయ్యల నేతృత్వంలో అయోధ్య రాముని అక్షితల ఊరేగింపుగా తీసుకువచ్చి అంజనేయస్వామి ఆలయాల్లో భద్రపరిచారు. ఈ అక్షితలను వచ్చే జనవరి ఒకటో తేది నుంచి ఇంటింటికి అక్షితలతో పాటు రామజన్యభూమి అయోధ్యరాముని ఫోటో,కరపత్రాలు,అక్షితలను పంచుతున్నట్లు భజన కమిటీ సభ్యుడు కృష్ణయ్యగౌడ్ తెలపారు.

## ఘనంగా వాజ్‌పాయ్ జయంతి వేడుకలు





**అమరచింత,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ రాజ్పేయి 99వ జయంతి వేడుకలు సోమవారం ఆత్మకూర్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.అటల్ బీహార్ వాజ్పేయి జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిజెపి మక్తల్ నియోజకవర్గం కన్వీనర్ రేచింతల శ్రీనివాస్,ఆత్మకూరు మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్,అశ్విని కుమార్ మాట్లాడుతూ,మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి ఆశయ సాధన కోసం బిజెపి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన ఆశయాలను స్పూర్తిగా ఉండాలని వారు కోరారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు భీమ్ రెడ్డి,ఆనంద్,బోరెల్లి రాము, తంబలి విజయ్,మండ్ల సూరి,సమ్మద్, ఎల్లన్న,అరవిందు,శ్రీనివాసులు,వెంకట్ రాములు, బాలకృష్ణ,రవి,ఆనంద్, రమేష్,రామ్,రఘు,కురు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర,డిసెంబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం బిజెపి కార్యాలయంలో స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ 97వ జయంతీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.దేవరకద్ర నియోజకవర్గ పార్టీ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.కార్య క్రమాన్ని ఉద్దేశించి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ వాజ్‌పాయ్ దేశానికి చేసిన సేవలు మరువలేమన్నారు.ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు,శక్తి ఇంచార్జీలు,మండల,పట్టణ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఉద్యోగి యుగంధర్ నాయుడు గుండె పోటుతో మృతి

**నివాలర్పించిన తోటి ఉద్యోగులు,స్నేహితుల బృందం**



**పెబ్బేరు,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణానికి చెందిన యుగేందర్ నాయుడు గద్వాల ఆర్టీసీ డిపోలో కంట్రోలర్‌గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఆదివారం గుండె పోటుతో మృతి చెందాడు.అందరిని అప్యంగా పలకరించే మంచి మనస్సున్న వ్యక్తి ఆకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయా రు.సోమవారం పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి తోటి ఉద్యోగులు,స్నేహితులు కన్నీటితో నివాలర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు,స్నేహితులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజలనుంచి దరఖాస్తుల స్వీకరణ..

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష



సమావేశానికి హాజరైన అధికారులు

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఐదు పథకాల అమలుకోసం ఈనెల 28 నుంచి జనవరి 6,2024 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్‌లు, ఎంపిడిఓలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజాపాలన నిర్వహణపై సూచనలను ఇస్తూ 28వ తేదీ నుండి జనవరి 6,2024 వరకు ప్రతిరోజు ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని, అలాగే మండలానికి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా ప్రతిరోజు ఉదయం 8 గం.లనుండి 12 గం.లవరకు ఒక గ్రామ పంచాయతీలో మధ్యాహ్నం 2 గం.లనుండి 6 గం.ల వరకు మరో గ్రామ పంచాయతీలో, అలాగే మున్సిపల్ వార్డులలో సైతం కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకోవాలని , ఈ దరఖాస్తులన్నింటిని డిజిటలైజ్ చేయడం జరుగుతుందని, దరఖాస్తులు స్వీకరించిన తర్వాత రిజిస్టర్‌లో నమోదు చేసుకుని, దరఖాస్తు దారుకు రసీదు సైతం ఇవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమ నిర్వహణకు మండలంలో తహసిల్దార్ అధ్యక్షతన ఒక బృందాన్ని, ఎంపిడిఓ అధ్యక్షతన మరో బృందాన్ని ఏర్పాటు చేయాలని, మండలాలలో ఎక్కువ గ్రామ పంచాయతీలు ఉంటే ఎక్కువ టీములు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 26న మధ్యాహ్నం 12గం.లలోగా గ్రామాల వారిగా ప్రజాపాలన షెడ్యూల్ సమర్పించారని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించేందుకు టాంటాం వేయించాలన్నారు. అలాగే ముందుగా రూపొందించిన దరఖాస్తులను లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని, ఇంటికో దరఖాస్తు చొప్పున ఇవ్వాలని, 6 గ్యారంటీలకు సంబంధించి లబ్ధిదారులకు ఏం అవసర ఉందో దరఖాస్తులో నింపి సిద్ధంగా పెట్టుకునేలా లబ్ధిదారులకు చెప్పాలని, అనంతరం దరఖాస్తులను తిరిగి తీసుకోవాలని చెప్పారు. గ్రామసభలో ప్రతి టీంలో 4 నుండి 6 మంది సిబ్బందిని నియమించాలని, 3 నుండి 6 కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామసభ అయిపోయిన తర్వాత గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు గ్రామంలో మిగిలిపోయిన వారినుంచి దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాలలోని ఆయా వార్డులలో సైతం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని అన్నారు. మేజర్ గ్రామాల్లో ఎక్కువ కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఆయా పథకాల గురించి ముందే వివరించాలని, గ్రామసభ నిర్వహణ సందర్భంగా లబ్ధిదారులకు తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ వద్ద ప్రాథమిక చికిత్స శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న లక్షన్నర కుటుంబాలలో లక్ష కుటుంబాల నుంచి దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 28 నుండి జనవరి 6 వరకు అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి లాంటి సెలవులు ఉండవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల ప్రత్యేక అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రామచందర్, డిఆర్‌డిఓ గోపాల్‌నాయక్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జడ్పీ సీఈఓ, మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి...

**- రైతులకు సంక్షేమ పాలన అందించాలి.. - మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట,డిసెంబర్ 25 ప్రభాతవార్త:**ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని టీచర్స్ కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న 6 గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు అందిస్తామన్న సంక్షేమ పాలనను అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడవద్దని, ప్రయాణీకుల కోసం బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని, ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని, ఓడిన గెలిచిన ప్రజల మధ్యే ఉండి నమ్మిన ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా తోడుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్,ఎంపీపీ శాంతభాయి లోక్యనాయక్,మాజీచైర్మన్ తులసీరాంనాయక్,పదర జెడ్పీటీసీ రాంబాబునాయక్, కౌన్సిలర్లు మనుపటేల్, శివ, సోమ్లనాయక్, శ్రీను, నాయకులు అమీనొద్దిన్, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

## చిన్నరాజమూర్‌లో ఘనంగా శ్రీనివాసకళ్యాణమహోత్సవం..

**-కొనసాగుతున్న చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు**



చిన్నరాజమూర్‌లో శ్రీనివాసకళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న పురోహితులు

**దేవరకద్ర,డిసెంబరు 25 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం రాత్రి శ్రీనివాస కళ్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు. ఈ నెల 24 నుండి స్వామి వారి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామి వారి సన్నిధిలో వైభవపేతంగా ఈ పూజా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ముందు వేసిన ప్రత్యేక మండపంలో ఈపూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో కన్నులపండువలా నిర్వ హించారు. అలాగే పంచామృతాభిషేకం,అలంకరణ,ప్రత్యేకనైవేద్యం తదితరు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాలనుండి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ సునిల్‌కుమార్‌చారి,వ్యవస్థాపక వంశీయులు గోపాలచారి,భీమాచారి,రాఘవేంద్రాచారి,హనుమేశచారి,పరిమళాచారి,మేనేజర్ ప్రసాద్,గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషా చేస్తాం ...

**మార్పు కార్యక్రమంలో భాగంగా ప్రజలతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మార్పు కార్యక్రమంలో భాగంగా సోమవారం తన క్యాంపు కార్యాలయం నుండి నియోజకవర్గ పరిధిలోని ప్రజలతో జూమ్ కాల్స్, ఫోన్ కాల్స్‌లో నేరుగా ఎమ్మెల్యే మాట్లాడగా ఆయా మండల గ్రామాల ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. జిల్లా ఘణపురం మండలంలో గంజాయి ప్రభావం ఎక్కువగా ఉందని, దీనివల్ల యువత చెడు మార్గాల బారిన పడుతున్నారని, పెబ్బేర్, శ్రీరంగాపుర్, రేవల్లి, పెద్దమందడి, గోపాల్‌పేట మండలాల్లో రోడ్లకు సంబంధించిన నిర్మాణాలు పూర్తి చేసి బస్సు సౌకర్యం కల్పించాలని, , శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మరమ్మత్తులు చేయాలని ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం రోడ్లు, వైద్యం వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, గంజాయిని పూర్తిగా నిర్మూళించడంతో పాటు అటువంటి వారిపై కఠిన చర్యలను తీసుకునేలా ఎస్పీ, సీఐ లను ఆదేశిస్తామని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు.

## యాచకవృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకుడు



యాచకవృద్ధులకు దుప్పట్లను అందజేస్తున్న చల్మారెడ్డి

**దేవరకద్ర డిసెంబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం యాచకవృద్ధులకు బీఆర్ఎస్ నాయకుడు కే.చల్మారెడ్డి దుప్పట్లను పంపిణీ చేశారు.రాష్ట్రంలో రోజు రోజుకు ఊష్ణోగ్రతలు పడిపోయి చలిపెరిగి పోవడంలో చాలా మంది యాచకవృద్ధులు కప్పుకోవడానికి దుప్పట్లు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.దీంతో వారికి ఈ విషయంలో ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో స్థానిక శ్రీ ఈశ్వరవీరప్పయ్య దేవస్థానం వద్ద నారశ్రయులై ఉంటున్న యాచకవృద్ధులకు బీఆర్ఎస్ నాయకుడు చల్మారెడ్డి పంపినీ చేశారు.దేవరకద్ర నియోజకవ వర్గ యువ తకు ఆదర్శమైన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు ప్రజాసేవే పరమావధిగా, నిరుపేదలకు ఎల్లప్పుడు అండగా తోడుగా ఉండటానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చల్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, సత్యంసాగర్,నరేశ్,అరుణ్‌కుమార్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు ఆధైర్య పడకండి అండగా ఉంటా: మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

**అమరచింత,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఓడిన కార్యకర్తలు ధైర్య పడకుండా అండగా ఉంటానని మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే,చిట్టెం రామ్మోహన్ రెడ్డి కార్యకర్తల సమీక్ష సమావేశంలో సోమవారం ఆత్మకూరు పట్టణంలోని ఏర్పాటుచేసిన కార్యకర్తల సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బూటకు వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిందని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలను కోరారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రలోభాలకు టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు మోసపోకండి అని ఆయన వారిని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు వైస్ ఎంపీపీ, కోటేశ్వర్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,రవికుమార్ యాదవ్,విజయ్ భాస్కర్ రెడ్డి,గడ్డమీద శీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు...హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి...



**కొత్తకోట,డిసెంబర్ 25,ప్రభాతవార్త:**కొత్తకోటమున్సిపాలిటీతో పాటు అన్ని గ్రామాలలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.హెబ్రోన్ చర్చ్,ఎమ్.బి సీయోను చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో దేవరకద్ర,ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురి కాంగ్రెస్ నాయకుల నివాసాలలో వారి అతిధ్యం స్వీకరించారు.ముందుగా చర్చి సభ్యులు ఎమ్మెల్యే ను శాలువా పులమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం దైవ సేవకులు యేసుక్రీస్తు బోదను వివరించారు. యేసుక్రీస్తు మార్గంలో నడవాలని బోధించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,కృష్ణారెడ్డి,బోయజ్,ప్రశాంత్,మిషేక్,ప్రసాద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాల అక్రమ రవాణాను అరికడుదాం...!

మొదటి పేజీ తరువాయి భాగం..



పనిచేస్తుందని,రైతు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తక్షణమే సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు.అందరికి అందుబాటులో ఉం టూ ప్రజా సేవకుడిగా కొనసాగి నల్లమల్ల ప్రాంతంలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించి చేదోడు వాదోడుగా నిలుస్తానని హామీ ఇచ్చారు. మార్నింగ్‌వాక్‌లో అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో కూలికి వెళ్తున్న కూలీ బిడ్డలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలతో కలిసి టిఫిన్‌షాపులో టిఫిన్ చేసి ప్రజలతో కలిసిపోయారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేందర్, గౌరి శంకర్, గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నాగం తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు




**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** నాగం తిరుపతి రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసగృహంలో మాజి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సతీమణి సింగిరెడ్డి వాసంతి,మాజి ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డిలు శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. అనంతరం నాగం తిరుపతిరెడ్డి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొన్నా నాయకులు



**వనపర్తి టౌన్,డిసెంబర్ 25,ప్రభాతవార్త :**వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్రైస్తవ సోదరులతో కలిసి రోగులకు పండ్లు పంచుతున్న బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి,దైవజనులు రెవ,స్టీవెన్ ప్రకాష్ ,డి.యాకోబు,గంధం ప్రసాద్, కేశవులు,గిద్యోను,జయమణ్యం,తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హాకీ టోర్నమెంట్ కు తెలంగాణ రాష్ట్ర జట్టు



**వనపర్తి టౌన్,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** మధ్యప్రదేశ్ రాష్ట్రము గ్యాలియంర్‌లో 28 /12/2023 నుండి 1/1/ 2024 వరకు జరుగు యు/17 బాలుర నేషనల్ హాకి టోర్నమెంట్ కు తెలంగాణ రాష్ట్ర జట్టు బయలుదేరింది.మహబూబ్నగర్ రైల్వే స్టేషన్లో వనపర్తి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ జి.సురేందర్ రెడ్డి క్రీడాకారులు మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర పేరు నిలపాలని సూచనలు చేశారు.పిఈటీ నందిమల్ల తిరుప తి,సీనియర్ క్రీడాకారులు ఆదిత్య,వర్మ,హైదరాబాద్ సుదీర్,నరేష్ పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ నూతన కమిటీ ఎన్నిక..



**పెబ్బేరు,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవ రణంలో సోమ వారం హనుమాన్ యూత్ నూ తన కమిటీని సీ నియర్ సభ్యులు శ్రీరామ్, గోపాల కృష్ణ,రఘువీర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హను మాన్ యూత్ అధ్యక్షులుగా నందిమల్ల సత్యనారాయణ రెడ్డి,ఉ పాధ్యక్షులు గోనెల భరత్ కుమార్,మేకల అల్లి బాబు,ప్రధాన కార్యదర్శి మంగరాయి మన్యం,కోశాధికారి సంఘనమోని శ్రీనివా సులు,సలహాదారులు గుడిసే నాగరాజు,మీడియా సెల్ మోడమో ని రాము,దిలీప్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ ఎన్నికల పట్ల యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హనుమన్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.